నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,13 సెప్టెంబర్ 2024

మంత్రి నారా లోకేష్‌కు రూ.10 లక్షలు విరాళం అందించిన మేక వినయ్ బాబు

పెదవేగి,మేజర్‌న్యూస్ : వరద బాధితులను ఆదుకునేందుకు ఎన్నారైలు ముందుకు రావడం చాలా అభినందనీయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామానికి చెందిన ప్రవాస ఆంధ్రులు మేక వినయ్ బాబు రూ. 10 లక్షల రూపాయల చెక్కును మంత్రి నారా లోకేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా మంచి మనసుతో వరద బాధితులకు సహాయం అందించిన ప్రముఖ ఎన్నారై మేక వినయ్ బాబును నారా లోకేష్ తో పాటు పలువురు అభినందించారు.

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం మృతి వామపక్ష ఉద్యమానికి లోటు

సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

ఏలూరు, మేజర్‌న్యూస్ : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి చేరని లోటని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వర రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.సీతారాం ఏచూరి చేసిన పోరాటాలు అందరికి స్ఫూర్తి దాయకం అని తెలిపారు. ఆయన మరణందేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశనుంచే రాజకీయాల్లోఅడుగుపెట్టిన ఏచూరి దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు.రాజ్య సభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా,సామాజిక కార్యకర్తగా ఆయన దేశంలో అందరికీ సుపరిచితుడయ్యారని, ఆయన లేని లోటు వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటన్నారు.ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

17 నుండి స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత

స్వచ్ఛతాహి సేవపై అవగాహన కల్పించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమంలో బాగంగా స్వచ్ఛ ఏలూరు జిల్లాగా రూపొందించడానికి అధికారులంతా కంకణ బద్దులు కావాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో స్వచ్ఛ భారత్ దివాస్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంపై ఎపి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ రాష్ట్ర రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సెప్టెంబరు 17నుంచి అక్టోబరు 2వ తేదీవరకు జరిగే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. సెప్టెంబరు 17నుంచి నిర్వహించే 2024లో స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత అను నినాధంతో ఈ స్వచ్ఛతాహి కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.

ఈ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే దిశగాఅధికారులు చర్యలు చేపట్టాలన్న రు.జిల్లాలో కలెక్టరేట్‌తో సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, పోలీస్ స్టేషన్లలోను , పాఠశాలల్లోను, కళాశాలలు, హాస్టల్స్‌లో అధికారులు, సిబ్బంది శ్రమదానం చేసి స్వచ్ఛతాహి సేవాకార్యక్రమాన్ని నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమ షెడ్యూల్‌ను రూపొందించి శుక్రవారం నాటికి నివేదిక సమర్పించాలన్నారు. ఈస్వచ్ఛతాహి కార్యక్రమంలో యువతను, కళాకారులను, ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేసి అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,నగరపాలక సంస్థకమీషనరు భాను ప్రతాప్, డిపివో టి.శ్రీనివాస విశ్వనాథ్, డిఎంహెచ్‌ఓ ఎస్. శర్మిష్ట, ఆర్ డబ్ల్యూఎస్ఇ సత్యనారాయణ, డిఇఓ ఎస్.అబ్రహాం, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, ఐసిడిఎస్ పిడి కె.పద్మావతి, సెట్‌వెల్ సిఇఓ ప్రభాకర్, మెప్మా పిడి ఇమ్మానియేల్, పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

రైతుల ఋణాలు రీషెడ్యూల్ చెయ్యాలి

రైతులు,కౌలు రైతులు సంతృప్తి చెందేలా క్రాఫ్ ఋణాలు బ్యాంకర్సు ఉదారంగా మంజూరు చేయాలి

భీమవరం,మేజర్‌న్యూస్:గురువారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో వరద ప్రభాత ప్రాంతాల్లో నష్టపోయిన రైతులకు ఋణాలను రీషెడ్యూల్ చేసి, రైతులు, కౌలు రైతులకు క్రాఫు ఋణాలు మంజూరుపై యుబిఐ,నాబార్డు,సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అత్యవసర డిసిసి బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెండు పర్యాయములు వచ్చిన అధిక వర్షాలు, వరదలు వలన పశ్చిమగోదావరి జిల్లాలో జూన్ మాసంలో 94గ్రామాల్లో 5,297.32 హెక్టార్లు 9,918 రైతులు నష్టపోయారన్నారు. జూలై, ఆగస్టు మాసంలో 122 గ్రామాల్లో 3,454.89 హెక్టార్లు 6,050 రైతుల నష్టపోయారని, హార్టికల్చరు 238 హెక్టార్లు 963రైతులు నష్ట పోయారన్నారు. నష్టపోయిన రైతులందరికీ ఋణాలు రెండు సంవత్సరములు నిలుపుదల చేసి, రైతులు, కౌలు రైతులకు క్రాపు లోన్లు విరివిగా ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. కొత్తగా జాయింటు లైబిలిటీ, జెయల్జి గ్రూపు ఏర్పాటు చేసి గ్రూపు హామీ మీదకూడా ఋణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పశుసంబంధిత పికెసిసి ఋణాలు కూడా వారి అర్హత ప్రకారం ఆలస్యం చేయకుండా పాడి పరిశ్రమ రైతులకు ఋణాలు మంజూరు చేసి ఆదుకోవాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టరు చదలవడ నాగరాణి కోరారు. బ్యాంకర్ల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, యుబిఐ రీజనల్ హెడ్ టి.సంగీత కుమారి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాదు, నాబార్డు డిడియం టి.అనిల్ కాంత్, జిల్లా వ్యవసాయశాఖఅధికారి జెడ్.వేంకటేశ్వ రరావు, జిల్లా పశుసవర్ధక శాఖ అధికారి డా.కె మురళీ కృష్ణ, డియార్డీఏ పిడియం.యస్. యస్. వేణు గోపాల్, జిల్లా పరిశ్రమలు శాఖ అధికారి యు.మంగపతి రావు, వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బడేటి చంటి కృషికి ఎమ్మార్పీఎస్ అభినందనలు

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు శనివారపేట కాజ్‌వే మీద బ్రిడ్జి నిర్మాణం అనే పదం వినగానే, ఏలూరు ప్రజలలో నూతన ఉత్సాహం, సంతోషాలు వెల్లి విరిసాయని, రాష్ట్ర చర్మకారులు సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల ఎంఆర్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు.గురువారం సాయంత్రం స్థానిక గన్ బజార్ సమితి కార్యాలయంలో హరికృష్ణ మాట్లాడుతూ నిత్యము వేలాది మంది ప్రజలు సంచరించే ప్రధానమైన ప్రాంతం శనివారం పేట కాజ్ వే అనిఅన్నారు.వరదల సమయంలో పట్టణ ప్రజలు, ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటారని,ఆసమయంలో ఇరువైపులా పోలీసు, రెవెన్యూ సిబ్బంది పహారా కాస్తూ.. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడడం ఆనవాయితీగా వస్తుందనితెలిపారు. ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు దశాబ్దాల ప్రజల కోరిక, ఆశ అయినటువంటి" కాజ్వే "పై శాశ్వత బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకతను, అవసరాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి)కితెలుగురాష్ట్రాలఎమ్మార్పీఎస్‌తరఫున అభినందనలు తెలుపుతున్నట్లు హరికృష్ణ ప్రకటించారు, అదేవిధంగా సీఎం చంద్రబాబు నాయుడుకి,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో నాయకులు బడుగు రామకృష్ణ,నేదురివెంకటరావు,ఎన్. కిషోర్,వై .సత్యానందం, పొలిమేర రాజేష్, కటారి నాగేశ్వరరావు,జి .శివ,ఎం సత్యం,యు .బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

ఆర్‌అండ్‌ఆర్ అందించేందుకు కృషి

పోలవరం యంఎల్‌ఏ చిర్రి బాలరాజు

వేలేరుపాడు,మేజర్‌న్యూస్ : అనేక ఏళ్లుగా పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలనుసాధ్యమైనంత తొందరలోనే పరిష్కరిస్తామని పోలవరం యంఎల్‌ఏ చిర్రి బాలరాజు హామి ఇచ్చారు.గురువారం మండలంలోని వరద పీడిత గ్రామాలైన రేపాకగొమ్ము,రుద్రం కోట, తిర్లాపురం గ్రామాలలో ఇంజన్ పడవ సహాయంతో చేరుకొని వరద బాధితులను పరామర్శించారు.వరదల సమయంలో అనేక విధాల నష్టపోయి అల్లాడుతున్నామని,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించి త్వరగా తరలించాలని వరద బాధితులు యం యల్ ఏ వద్ద వాపోయారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరంతా నా కుటుంబం మీకు కష్టం వస్తె నాకు వచ్చినట్లే మీ సమస్యలను కళ్ళారా చూస్తూనే ఉన్నాం కూటమి ప్రభుత్వం మిమల్ని ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు.మొదటి సారి అసెంబ్లీలో పోలవరం నిర్వాసితుల గురించి ప్రస్తావించడం జరిగిందని పేర్కొన్నారు.అందరికీ న్యాయం జరుగుతుందని మీ కష్టాలు తొందర్లోనే తీరిపోతాయి అన్నారు.అధికారులు మీ సమస్యలపై స్పందించకపోతే వెంటనే తనకు ఫోన్ చేయాలని తెలిపారు.డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు నుండి వేలేరుపాడు మండలంలోని 7 గ్రామ పంచాయితీలకు లక్ష చొప్పున 7 లక్షలు అందించాం అని వివరించారు.18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరడంతో ప్రభుత్వంతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలియజేశారు.అనంతరం వరద బాధితులకు 25కేజీలచొప్పునబియ్యం,కందిపప్పు,పంచదార, పామాయిల్‌తో పాటు 5 రకాల కూరగాయలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ అద్దయ్య, డ్వామా పీడీ రాము,యంఆర్‌ఓలు చల్లన్న దొర, సత్యనారాయణ, ఎస్సై రామారావు,జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిజి.రవికుమార్,జిల్లా సంయుక్త కార్యదర్శి తేజ,మండల అధ్యక్షులు జి.ఆదినారాయణ,సుధాకర్,మోహన్ దొర పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్సులో యంఎల్‌ఏ ప్రయాణం...వరద ప్రాంతాల్లో పర్యటించిన యంఎల్‌ఏ చిర్రి బాల రాజు మండల కేంద్రానికి చేరుకొని జంగారెడ్డి గూడెం డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సులో ప్రయాణం చేశారు.ప్రయాణికులంతా యంఎల్‌ఏ బస్సుఎక్కడం గమనించి ఆశ్చర్య పోయారు .ప్రయాణికుల యోగ క్షేమాలు,ఎక్కడి నుండి ఏప్రాంతానికి వెళుతున్నారాని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులతో సెల్ఫి తీసుకున్నారు.

వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన యంపీ పుట్టా మహేష్

ఏలూరు, మేజర్‌న్యూస్: ఏలూరు నగరంలోని పలు వినాయక మండపాలను దర్శించుకున్న యంపి పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. తొలుత స్థానిక సత్రంపాడు లక్ష్మీ గణపతి ఆలయానికి విచ్చేసిన యంపి పుట్టా మహేష్ కుమార్ కు ఇవో, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మీగణపతి స్వామి వారికి యంపి ప్రత్యేక పూజలు చేశారు.తదుపరి ఏలూరు నరహరిశెట్టి సూర్యనారాయణ కూరగాయల వర్తక సంఘం వారు ఏర్పాటుచేసిన వినాయక మండపానికి విచ్చేసిన యంపి పుట్టా మహేష్ కుమార్ కు సంఘం అధ్యక్షుడు బొద్దపు గోవిందు, కమిటీ సభ్యులు మేళతాళాలతో, బాణసంచా కాల్చుతూ, భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ మండలంలోని భారీ వినాయక స్వామికి యంపి పూట్టా మహేష్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు

సిఎం చంద్రబాబు భరోసాతో వరద బాధితులకు కొండంత అండ

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి,మేజర్‌న్యూస్: వరద ముంపుకు గురై ఆందోళన చెందిన బాధితులకు సీఎం చంద్రబాబు తన పర్యటన ద్వారా కొండంత భరోసా ఇచ్చారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నీ పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు. నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10రోజులుగా బుడమేరు, తమ్మిలేరు, రామిలేరు వరదల వల్ల పెదపాడు మండలం, ఏలూరు రూరల్ మండలాల్లోని అనేక గ్రామాలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. పంట పొలాలు ముంపుకు గురై రైతులు, పశువులను కోల్పోయి పాడి రైతులు, ఇల్లు కూలిపోయి పేద ప్రజలు, కొల్లేరు వరద ముంపుతో అటు లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని అన్నారు అయితే ఏలూరులో జరిగిన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని వారికి ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారం అందిస్తామని, ఇతర నష్ట పరిహారాలను కూడా ఈనెల 17 వ తేదిన ప్రకటిస్తామని, అదేవిధంగా పెదపాడు మండలంలోని లోయర్ డ్రైన్ మరమ్మత్తు పనులు చేపట్టడంతో పాటు కొల్లేరుపై ఉప్పుటేరు వద్దరెగ్యులేటర్‌నిర్మాణానికి సాధ్య సాధ్యలను కూడా పరిశీలిస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడంతో వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు కొండంత భరోసా ఇచ్చింది అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. నష్ట పోయిన రైతుల వివరాలు,బాధితులవివరాలు సమగ్రంగా సేకరించి ప్రభుత్వానికి నివేదికలు అందచేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ లావేటి శ్రీనివాస్, బొప్పన సుధా, నంబూరి నాగరాజు,పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథి షణ్ముఖ్‌ను అభినందించిన

జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి

భీమవరం,మేజర్‌న్యూస్:జిల్లా కలెక్టరు ఛాంబరు నందు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణికి,గురువారం ప్రభుత్వ మాజీ విఫ్ గ్రంథి శ్రీనివాస్ మనుమడు గ్రంథి షణ్ముఖ్ విజయవాడ ముంపు బాధిత ప్రజలను ఆదుకోవడానికి తనవంతుగా రూ.20,850 చెక్కును అందచేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో విజయ వాడలో కొన్ని డివిజన్లు అతలాకుతలమై ఆ ప్రాంత ప్రజలు అన్ని విధాలుగానష్ట పోయారని,వారిని ఆదు కోవడానికి తాము సైతం అంటూ చిన్నారులు కూడాముందుకు రావడం అందరికీ స్ఫూర్తి దాయమన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యా సంస్థలు ముందుకు వచ్చి దాతృత్వంతో విజయవాడ ముంపు బాధితులను ఆదుకుంటు న్నారన్నారు. రెండవ తరగతి చదువుతున్న గ్రంథి షణ్ముఖ్ తన వంతు సాయంగా బంధువులు నుండి,తనపాకెట్‌మని దాతృతం గా ఇవ్వడం సంతోషకరమని, ఈ సందర్భంగా చిన్నారి గ్రంథి షణ్ముఖ్‌ను జిల్లాకలెక్టరు చదలవాడనాగరాణి అభినందించి, ఆశీర్వదించారు.

విపత్తుల పరిస్థితుల్లో పారిశ్రామిక వేత్తల స్పందన అభినందనీయం

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ఏలూరు,మేజర్ న్యూస్ : విపత్తుల పరిస్థితుల్లో వరద బాధితులను ఆదుకోవడంలో పారిశ్రామిక వేత్తలు స్పందన అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునే క్రమంలో పెదపాడు మండలం ఏపూరుకు చెందిన స్నేహా ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఫ్రోట్ఫీడ్ మిల్) కంపెనీకి చెందిన ప్లాంట్ మేనేజరు కె. శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ మేనేజరు కుమార్,సేఫ్టీ ఆఫీసర్ ఆర్. దినేష్ రూ. 5 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ వారికి చెక్కును అందజేశారు.అలాగే ఉంగుటూరుకు చెందిన గ్రీన్ ఆసియా ఇన్ ఫెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రాన్ ప్రోసెసింగ్) తరపున జనరల్ మేనేజరు కెవి ప్రకాశరెడ్డి, హెచ్‌ఆర్ వి.సత్యనారాయణ, రూ.3లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ వారికి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విపత్తుల పరిస్థితుల్లో బాధితులను ఆదుకోవడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలశాఖ జిఎం వి.ఆదిశేషు, డిప్యూటీ ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్.త్రినాథరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎపిపిసిబి కె.వెంకటేశ్వరరావు ఉన్నారు.

ముంపు ప్రాంతాల ప్రజలకు సోషల్ సర్వీస్ సెంటర్ ఆపన్న హస్తం

నిత్యవసర సరుకులు,చీరలు పంపిణీ

పెదపాడు,మేజర్ న్యూస్:ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుడమేరు కాలువ పొంగి పెదపాడు మండలంలో పలు గ్రామాలను ముంచె త్తడం జరిగింది. మరీ ముఖ్యంగా గోగుంట గ్రామం ముంపు ప్రమాదంలో చిక్కుకు పోవడంతో గురువారం ఏలూరు ఆర్ సి ఎం పీఠాధిపతులు, ఏలూరు సోషల్ సర్వీస్ సెంటర్ చైర్మన్ పొలిమేర జయరావు తండ్రి ఆదేశాలు మేరకు సోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ ఎస్ సి) డైరెక్టర్ రెవ.ఫాదర్ టి. ఇమ్మానుయేల్ సారధ్యంలో ముంపు గ్రామాలకు వెళ్లి తక్షణమే 105 కుటుంబాలకు 7 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. అలాగే సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్, సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు అలాగే సెయింట్ థెరీసా మహిళా కళాశాల విద్యార్థులు వారి వంతు సహాయం గా ఏడు కేజీల బియ్యం, ఒక చీర, రెండు సబ్బులు, రెండు షాంపూలు చొప్పున పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికార్ జనరల్ డాక్టర్ బాల, రెవ.ఫాదర్ జి.మోజెస్,సెయింట్‌జోసెఫ్ డెంటల్ కాలేజ్ కరస్పాండెంట్, ఏలూరు అమలోద్భవి విచారణ గురువులు రెవ. ఫాదర్ ఐ.మైఖల్, ఫాదర్ సీ జాకబ్, సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కాలేజ్ కరస్పాండెంట్ ఫాదర్ సి.జాకబ్ పెదపాడు విచారణ గురువులు మె ల్కీయార్,ఫాదర్ ఎం రాజు, సెయింట్ థెరీసా మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ క్రిస్టియ ఎన్సిసి మేజర్ డాక్టర్ సెలిన్,సోషల్ సర్వీస్ సెంటర్ సిబ్బంది డాక్టర్ ఎన్ కృపానందం,ఎస్ కాసు, ఎన్ వీరాస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్ డైరెక్టర్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అంటూ మనిషి దేవునికి సేవ చేయాలంటే మధ్యలో ఉన్న దేహానికి సేవ చేయాలని,ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాల ని అన్నారు.ఈ సేవా కార్యక్రమంలో భాగస్తులైన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

పారిశుధ్యముపై ప్రత్యేక దృష్టి -మున్సిపల్ కమిషనర్ అంజయ్య

నర్సాపురం,మేజర్‌న్యూస్:పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరి చేందుకు ప్రజాప్రతినిధులు, క్రింది స్థాయి సిబ్బందిసహకారంతో కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. ఇటీవల బదిలీపై వచ్చి నరసాపురంలో బాధ్యతలు చేపట్టిన కమీషనర్ శుక్రవారం తన చాంబర్లో ఇష్టా గోష్టి గా మాట్లాడారు. తను బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజల నుండి వస్తున్న ఈ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఫిర్యాదులను స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కౌన్సిల్ సభ్యులసూచనలు, సలహాల మేరకు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పన్నుల వసూళ్లలోనూ మున్సిపాలిటీఆశించిన స్థాయిలో ఉన్నదన్నారు. ఆర్ ఐ నానాజీ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వాటర్ టాక్స్, ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు వసూళ్లలో మున్సిపాలిటీ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పన్నుల వసూళ్ల కోసం వార్డులలో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

వరద బాధితులకు సహాయనిధి సమీకరించిన సిపిఐ నాయకులు

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: భారీ వర్షాలకు, వరదలకు తీవ్రంగా నష్టపోయి సర్వస్వం కోల్పోయిన విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర సిపిఐ నాయకుల పిలుపుమేరకు తాడేపల్లిగూడెం లో సిపిఐ నాయకులు వరద బాధితుల సహాయనిధి సేకరణకు పూనుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు నేతృత్వంలో చిన్నచిన్న వ్యాపారస్తుల నుండి తోపుడుబండ్ల నుండి జీవనోపాది పొందుతున్న చిరు వ్యాపారుల నుండి సామాన్య పేద ప్రజల నుండి 17,390 రూపాయలు సేకరించామని తెలియజేశారు. బుడమేరు వాగుకు గండ్లు పడి వందేళ్ళ కాలంలో కనీవిని ఎరుగని రీతిలో విజయవాడలో వరదలు ముంచేత్తాయి. ఆస్తి నష్టం, ప్రాణ నష్టం విపరీతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిసెట్టి వెంక ట్రావు,జిల్లా కార్యవర్గసభ్యులు సీతారాం ప్రసాద్, పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, వడ్డాదిమేరీ, నాగలక్ష్మి, ఎర్రంశెట్టి రాజేశ్వర రావు, నిమ్మకాయల కుమార్, దొమ్మేటి నాగరాజు, జాన్‌రాజు పాల్గొన్నారు.

సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విజయవాడ/ ఏలూరు,మేజర్‌న్యూస్ : విజయవాడ వరద బాధితులకు నైజాం గేట్ సెంటర్ వింజపేట శ్రీ విద్యాంజలి స్కూల్ నందు మెడికల్ క్యాంపు నిర్వహి ంచడం జరిగిందని సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు పేర్కొన్నారు.రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్ష నిర్వహించి మందులు 300 మంకి పైగా ఇవ్వడం జరిగిందని సొసైటీ తెలి పారు. ఈ క్యాంపునకు డాక్టర్ అలేఖ్య,డాక్టర్ చంద్రిక, వింజిపేట మహిళా నాయకురాలు ఎండి సల్మా సుల్తాన్, మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారని ప్రసాదరావు తెలిపారు.

సిపిఎం నేత సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

బలరాం,నాయుడు

నర్సాపురం,మేజర్‌న్యూస్: మార్క్సిస్టు మేధావి,భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిదేశంలోని వామపక్ష శ్రేణులకు,వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అన్నారు .ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన సీతారాం ఏచూరికి సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ నివాళులు అర్పించింది. సీతారాం ఏచూరి మృతి వార్త తెలియగానే స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం ఉద్యమం నుండే ఆయన దేశ ప్రజలకు విశేష సేవలుఅందించారన్నారు. ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించి భారతదేశంలో విద్యార్థి ఉద్యమ నిర్మాణానికి ఎంతో కృషి చేశారన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా కేంద్ర కార్యదర్శివర్గ సభ్యునిగా పోలిట్ బ్యూరో సభ్యునిగా కూడా పనిచేసి 2015 నుండి అఖిలభారత సిపిఎం ప్రధాన కార్యదర్శిగా దేశంలో పార్టీ నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు .దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ముమ్మరంగా సాగిస్తూ నిష్కలంక దేశభక్తునిగా దేశానికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. రాజ్యసభ సభ్యునిగా రెండు పర్యాయాలు పార్లమెంటుకు ఎన్నికయ్యారన్నారు. మతోన్మాదుల దుందుడుకు చర్యలను నిలవరించి సమైక్య దృక్పథంతో దేశ ప్రజల్ని ఐక్యపరుస్తున్న తరుణంలో ఏచూరి మరణించటం దేశంలోని లౌకిక శక్తులకు కూడా తీరని లోటు అన్నారు.గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటారన్న తరుణంలో మృతి చెందారు అన్న విషాదకర వార్త కలవరపరిచిందన్నారు .ఏచూరి ఆశయాలను కొనసాగించడానికి దేశంలో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లటానికి అందరూ కృషి చేయటమే ఆయనకు అర్పించే నివాళి అని బలరాం అన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి య తిరాజ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న రాజకీయ సవాళ్ళ నేపథ్యంలో మృతి చెందటం తీరనిలోటని అన్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, సిపిఎం నాయకులు పొగాకు నారాయణరావు, తెలగంసెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఓహెచ్ఆర్‌ను పరిశీలించిన చైర్ పర్సన్

నరసాపురం, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ ఆఫీసు వెనక ఓవర్ హెడ్ ట్యాంక్ పరిసర ప్రాంతమును మున్సిపల్ చైర్ పర్సన్ బర్రిశ్రీ వెంకటరమణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంగిల్ క్లియరెన్స్ చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక 14వ వార్డు హిందూ బరియల్ గ్రౌండ్ వద్ద ఉన్న డంపింగ్ యార్డు నందు పారిశుధ్య వాహనముల ట్రిప్ లాగ్ బుక్ లను తనిఖీ చేసి, ముంపు ప్రాంతములలో గల వరద నీటిని డి-వాటరింగ్ చేయవలసిందిగా ఆదేశించారు. డంపింగ్ యార్డు అధునాతన స్మశాన వాటిక నిర్వహణ సక్రమముగా నిర్వహించ వలసిందిగా అధికారులకు సూచనలు జారీచేసి ఉన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొప్పాడి కృష్ణవేణి మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముదునూరులో బిజెపి సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం

పెంటపాడు,మేజర్‌న్యూస్: పెంటపాడు మండలం ముదునూరు గ్రామంలో బిజెపి సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు దత్తు ప్రసాద్ అధ్యక్షుడు జరిగింది.జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ నరిసే సోమేశ్వర రావు, ముఖ్యఅతిథిగా హాజరై నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో దత్త ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని కదలాలని సూచించారు. ప్రతి క్రియాశీల సభ్యులు 100 మందికి తగ్గకుండా సభ్యత్వ నమోదుకార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు సూచించారు.ఈకార్యక్రమంలో రాముగాని సత్యనారా యణ పసుపులేటి అమ్మరాజు ఏమంది శ్రీనివాస్ ఆరాధ్యుల అంజి దత్తు వెంకటేశు పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిన్నారుల దాతృత్వంతో వరద బాధితులకు సహాయం

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: పెదతాడేపల్లి లోటస్ హైస్కూల్ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటారు. భారీ వర్షాలు కారణంగా విజయ వాడ నగరం వరద ముంపుకు గురైన తరుణంలో బాధితులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయాన్ని అందిస్తున్న విషయం అందరికీ విధితమే. అందులో భాగంగా లోటస్ స్కూల్ విద్యార్థులు ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి మేము సైతం సాయం అందిస్తామని గత రెండు రోజులుగా ప్రతి విద్యార్థి తమ బంధువులు స్నేహితులు పొరుగువారి నుండి విరాళాల సేకరణ చేపట్టారు. 5లక్షల 60వేల రూపాయలను సేకరించి ఆమొత్తంచెక్ ను ఈరోజు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కి పార్టీకార్యాలయంలో అందించారు. చిన్నారులు అయినప్పటికీ వాళు చేసిన సాయం, వారి పెద్ద మనసును తెలియజేస్తుందని శ్రీనివాస్ విద్యార్థులను ప్రశంసించారు.కష్టంలోతోడుండాలనేమానవత్వ విలువలను పిల్లల్లో కలిగించాలని, అది పాఠశాల స్థాయి నుండే సాధ్యమని ప్రిన్సిపల్ దేవిప్రియకు తెలిపారు.ఈ మహత్తర కార్యక్రమానికి తోడ్పాటుఅందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయు లకు ఆమె ధన్యవాదములు తెలిపారు.

సారు.. ఈగుంతలు పూడ్చరూ !

ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రహదారులు,మార్జిన్లు కోతకు గురై పెద్ద గుంతలు ఏర్పడిన సంగతి విధితమే. ముదినేపల్లి మండలం ముదినేపల్లి-సింగరాయ పాలెం,వడాలి-చిగురుకోట ,గుడ్లవల్లేరు ప్రధాన రహదారి గురజ రోడ్డు పెద్దతటకాల్లా మారాయి. గుంతల్లో వర్షపు నీరు నిలవ ఉండడంతో వాహనాలు పల్టీలు కొడుతున్నాయి. రహదారిలో కనీసం తాత్కాలిక మరమ్మత్తులకు నోసుకోలేదు.దీంతో ఈ రహదా ర్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది.తక్షణ చర్యలు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలనిఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

రక్తహీనతను అధికమించేందుకు అవగాహన కల్పించాలి

ముదినేపల్లి,మేజర్‌న్యూస్:అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు,కిశోరబాలికలకురక్తహీనతను అధికమించేం దుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని గురజ పిహెచ్సి హెల్త్ ఎడ్యుకేటర్ జోనాతన్ అన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా చేవూరుపాలెం అంగనవాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా జోనాతన్ మాట్లా డుతూ మహిళల్లో గర్భిణీలు,బాలింతలు, కిశోరబాలికలు నెలసరిలో ఎక్కువ రక్తస్రావం కావడం,ప్రసవ సమయంలో రక్తస్రావం కావడం , కిశోరబాలికల్లో నులి పురుగులు ఉండడంతో రక్తహీనత ఏర్పడు తుందని రక్తంలో 11 గ్రాములు కన్నా హిమోగ్లోబిన్ తక్కువగా ఉం టే రక్తహీనతగా గుర్తించాలన్నారు. ఇందుకు గుడ్లు ,పాలు , ఆకు కూరలు మాంసం, చేపలు, బెల్లం,వేరుశనగ, అటుకులు వంటి పదార్థాలతో పాటు నారింజ , బత్తాయి,నిమ్మ వంటి పళ్లు తీసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సిహెచ్ ప్రసన్న,ఝాన్సీ ,ఎంఎల్ హెచ్‌పి జ్యోత్న,ఏఎన్ఎంసౌజన్య , అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి

నరసాపురం,మేజర్‌న్యూస్ : మండల న్యాయ సేవాదికారా సంస్థ అధ్యక్షురాలు 10వ అధనపు జిల్లా న్యాయ మూర్తి ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్ వరలక్ష్మి స్థానిక రాయ్ పేటలో ఉన్న బి. సి సంక్షేమ కళాశాల, బాలికల వసతి గృహాన్ని గురువారంఆకస్మిక తనిఖీ చేశారు. బాలికలతో నేరుగా మాట్లాడి హాస్టల్‌లో అందిస్తున్న ఆహార పదార్థాలు, వైద్య సదుపాయం గురించి, డ్రైనేజీ, పరిసరాల శుభ్రత వంటి వాటిపై ఆరా తీశారు. వంటశాలను తనికీ చేసి ఆహార పదార్థాల ను రుచి చూసి తల్లిదండ్రులకు దూరంగా ఉన్న పిల్లలకు మంచి ఆహారం అందివాలని,తాజా కూరగాయలు మాత్రమే వాడాలని పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్‌కు సూచించారు. బాలికలు ఉంటున్న గదులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రిజిస్టర్ లను, స్టోర్ రూం లను పరిశీలించారు. కష్టపడి , లక్ష్యంతో చదివితే తప్ప కుండా ఉన్నత శిఖరాలను చేరుకొని, తల్లిదండ్రులకు, స్కూల్‌కి, మంచి కీర్తిని తీసుకురావాలని బాలికలకు తెలిపారు. ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండి హక్కులు, విధుల కు భంగం కలగకుండా బాధ్యతతో ఉండాలన్నారు. విద్యార్థులు కాలేజ్‌కి వెళ్లి వచ్చే సమయాల్లో ఏమైనా సమస్యలు ఉంటే న్యాయ సేవా కమిటీకి దరఖాస్తు చేయడం లేదా 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ ద్వారా తెలపాలన్నారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు సి.హెచ్ దానయ్య నాయుడు,వై.డి ఫణికర్, శ్రీనివాస్, పట్టణ సబ్ ఇనస్పెక్టర్‌ముత్యాలరావు,బి.సికళాశాల పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలకు ఎన్‌బిఏ టైర్ వన్ గుర్తింపు

నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :మండలంలోని సీతారామపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలకు ఎన్బీఏ(నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్) టైర్ వన్ గుర్తింపు లభించింది.గురువారం ఈ మేరకు కళాశాలలో చైర్మన్ కొండవీటి సత్యనారాయణ ఇతర యాజమాన్య సభ్యులు విలేకరులతో మాట్లాడారు. ఎన్ బీఏ బృందం జూన్ 21, 22,23 తేదీలలో కళాశాలకు విచ్చేసి వారు నిర్దేశించిన ప్రామాణికాలు అన్ని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలకుఉన్నాయని గుర్తించిన బృందం ఎన్‌బిఏ టైర్‌వన్ గుర్తింపును మంజూరు చేసింది.ఇంజనీరింగ్ కళాశాలలో ఇటువంటి గుర్తింపు అరుదుగా లభిస్తుంది.కళాశాలలోని సిఎస్ఇ ,ఇసిఇ, త్రిబుల్ ఇ,మెకానికల్,ఐటి అయిదు బ్రాంచులకు గుర్తింపు లభించింది అన్నారు. ఈ గుర్తింపు వల్ల తమ కళాశాలలో విద్య ను అభ్యసించిన విద్యార్థులకు మెరుగైన విద్య,ఉపాధి అవకాశాల కోసం ప్రపంచంలోని ఏదేశంలో అయినాఅవకాశాలుసులభతరం అవుతాయని అన్నారు.తమ కళాశాలకు ఇప్పటికే నాక్, అటానిమస్ గుర్తింపులు ఉన్నాయని అన్నారు.2001వ సంవత్సరంలో మూడు బ్రాంచీలతో 180 మంది విద్యార్థులతో ప్రారంభమైన విద్యా సంస్థ ప్రస్తుతం 7500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. కళాశాల కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్లు అడ్డాల శ్రీహరి, ప్రసాద్ పులపర్తి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.స్వర్ణాంధ్ర కళాశాలలో విద్యార్థులుగా చేరిన వారు ఉద్యోగాలతో బయటకు వెళ్తారని అన్నారు.తమ కళాశాలకు ప్రతిష్టాత్మక ఎన్బీఏ టైర్ వన్ గుర్తింపు లభించటం అందరి సమిష్టి కృషికి కారణమని అన్నారు. గుర్తింపు లభించడానికి యాజమాన్యం అధ్యాపక, అధ్యాపకేతర,విద్యార్థులు అందరి సహకారంఉందన్నారు. ఈసమావేశం లో ఇన్చార్జి ప్రిన్సిపల్ గోపీచంద్,కళాశాల ఎన్బీఏకన్వీనర్ స్వామినాథన్, పలువురు అధ్యాపకులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకం సామాగ్రి అందజేత

పాలకొల్లు,మేజర్‌న్యూస్: బ్రాడీపేట నందుగలశ్రీ ఏవీఎస్ఎన్ హైస్కూల్ నందు ప్రముఖ దాత, పారిశ్రామికవేత్త మానవతావాది, తిల్ల పూడి వాస్తవ్యులు కామిశెట్టి అయ్యప్ప నాయుడు సౌజన్యంతో పదివేల రూపాయలు విలువ గల మధ్యాహ్న భోజన పథకం నాకు ఉపయోగకరమైన సామాగ్రిని అందజేయడం అందజేశారు . 100 మూడు పది వాటర్ మూడు సాంబార్ బకెట్లు అందజేశారుఈ సందర్భంగా పాలకొల్లు పట్టణంలో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న రాయపూడి భవానిప్రసాద్ అల్లువెంకట సత్యనారాయణ మున్సిపల్ పాఠశాలకు ఈ సామాగ్రిని సమకూర్చడంలో సహకరిం చారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం సురేష్ , స్టాఫ్ సెక్రటరీ డి రాజ్ కుమార్ ప్రముఖ దాత ఇచ్చిన సామాగ్రి పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహకారం అందడానికి కృషి చేసిన రాయపూడి భవాని ప్రసాద్ అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సరములో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలో ద్వితీయ స్థానంలోఈపాఠశాలఉంది, అదే విధంగా ఈసంవత్సరం త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థి ఎన్ ప్రసాద్‌కు అభినందనలు తెలియజేస్తూ,పాఠశాలఅవసరాల నిమిత్త ము విద్యార్థులకు ఏమైనా సహకారాలు కావలసి వస్తే దానికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. విద్యార్థులందరూ బాగా చదు వుకుని ఒకటే లక్ష్యంతోపట్టణంలో ప్రథమ స్థానంలో నిలబడే లాగా చదవాలనిఉపాధ్యాయులుఆవిధంగాకృషిచేయాలని తెలియజేశారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వినతి పత్రం

నర్సాపురం,మేజర్‌న్యూస్ :మాలల న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో అచ్యుత అంబరీష్ కు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వినతి పత్రం అందించారు.ఈ సందర్భముగా మాలల న్యాయ పోరాట సమితి అధ్యక్షులు సోడదాసి శ్రీధర్ మాట్లాడుతూ కుట్రపూరితంగానే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను తీసుకు వచ్చిందని ఆరోపించారు. ఎస్సీలలోఎంతమంది జనాభాఉన్నారు అనే లెక్కలు తేల్చకుండా వర్గీకరణ ఏ ఆధారంగా చేస్తారని ప్రశ్నించారు.ప్రతి పదేళ్లకు ఒకసారి జరగవలసిన జనాభా లెక్కలు చేయకుండా అన్నదమ్ముల వలే ఉండే మాల, మాదిగల మధ్యచిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ హైకోర్టులో అనేకమంది కేసులు వేసారని శ్రీధర్ అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలోమాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు, కౌన్సిలర్ జిల్లెల్ల దిలీప్ కుమార్, సరిపల్లి సర్పంచ్ ఈద సురేష్ బాబు,సరిపల్లి ఉప సర్పంచ్ గమిడి రత్నరాజు, వై రూబెన్ ,మాజీ సర్పంచ్ చొప్పల సూర్య ప్రకాశరావు, డొల్ల రత్నరాజు,వర్ధనపుయేసురత్నం,బొల్లవరపు విజయభాస్కర్, మట్టసుధీర్ మోహన్, రత్నము, ఈదాజేసుదాస్,వర్ధనపుసుధాకర్,పిట్టా రాంబాబు,సోదదాసి రత్నరాజు,పిట్టాప్రసాద్ బాబు,పిట్టా డేవిడ్ సన్,నల్లి రాజేష్,నల్లి ప్రసాద్,తాడి భరత్,గోరింకల దీనమనసు, మైలాబత్తుల ఉమా శేఖర్, మైలాబత్తుల ప్రభాకర్,మాజీసర్పంచ్‌దుండి శ్రీనివాస్ ,పాకెర్ల కిరణ్,పిల్లి ప్రదీప్,పడమటరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఇన్చార్జి గుడాల గోపి పరామర్శ

యలమంచిలి,మేజర్‌న్యూస్ : మండలంలో మేడపాడు గ్రామం వైయస్సార్సీపి నాయకులు గుర్రాల వెంకట్రావు సతీమణి మృతి చెందారు ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన పాలకొల్లు వైసిపీ నియోజకవర్గ ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఓదూరి భాస్కర్ రావు,ఉచ్చుల స్టాలిన్,ఎంపీటీసీ దేగల సూర్యప్రభ వెంకటేశ్వరావు, కుక్కల బాలచంద్ర ,కళ్యాణం గంగాధర్ గారు, గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణశాఖ వినాయకుని ఉత్సవాల్లో అన్నదానం

ఏలూరు,మేజర్‌న్యూస్: స్థానిక స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ కార్యాలయం వద్ద నున్న ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ ఏలూరు జిల్లా కార్యాలయంలో వినాయక చవితివేడుకల్లో భాగంగా గురు వారం అన్నదానం జరిగింది. కార్యాలయం ఆవరణలో నెలకొల్పిన వినాయక విగ్రహానికి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావుపూజలుచేసిఅనంతరం అన్న దానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతినీడి రామకృష్ణ, నూజివీడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దామర్ల రమాకాంత రావు,డిఇ రాణి,డిఇ సురేష్, ఆఫీసు సబార్డినేట్ సిహెచ్ వీర వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే మంత్రి రామానాయుడు గర్వకారణం

- టిడిపి నాయకులు పెచ్చేట్టి బాబు, జీవి

పాలకొల్లు,మేజర్‌న్యూస్: నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన మంత్రి నిమ్మల రామానాయుడు రాష్ట్రానికే గర్వకారణమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావులు అన్నారు. పాలకొల్లు బాబు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇరువురు మాట్లాడారు.బాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలను ఆపలేంగాని నష్టాన్ని తగ్గించవచ్చునని అందుకు సమర్ధుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరూపించారు అన్నారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయంగా మార్చుకొని వరద ముంపు ప్రజల కష్టాలను పంచుకుంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండాచూసిననాయకుడు చంద్రబాబు అని ప్రశంసిం చారు.అధినాయకుడు బాటలోనే మంత్రి రామానాయుడు బుడమేరు గండ్ల పూడిక పనులను రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని అక్కడే గడుపుతూ చేయించారని, అందుకు ప్రతిఫలంగా విజయవాడ ప్రజలు దేవుడిగా భావిస్తున్నారని బాబు తెలిపారు.జీవిమాట్లాడుతూ మంత్రి రామానాయుడు పడిన కష్టం తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు ప్రశంసించడంతోపాటు ప్రధాని మోడీ దృష్టికి కేంద్ర మంత్రి సైతం తీసుకువెళ్లారని తెలిపారు. ఇలాంటి ప్రజానాయకుడు మన ప్రాంతం కావడం ప్రజల అదృష్టమే కాదు గర్వకారణం అన్నారు. సమావేశంలో నాయకులు కర్నేన గౌరు నాయుడు, ధనాని సూర్య ప్రకాష్, పొట్నూరి శ్రీనివాస్, వల్లభు శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

సీతారాం ఏచూరి మృతికి రైతు సంఘం సంతాపం

ఏలూరు,మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేసింది.ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు.

సీతారాం ఏచూరి మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.దేశంలో కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమం ఒక పోరాట యోధుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు, రైతాంగ,కార్మిక ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి మృతికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ తరపున నివాళులర్పించారు.

విద్యాభ్యాసమునకు వైకల్యం ఆటంకం కాకూడదు

అగిరిపల్లి,మేజర్‌న్యూస్: పుట్టుకతోగానీ, ప్రమాదంలోగానీ శరీర అవయవాలు పోగొట్టుకున్న దివ్యాంగులు కృత్రిమ అవయవాలు అమర్చుకోవడం ద్వారా స్వయం శక్తి ని సాధించి, విద్యను కొనసాగించి,ఉన్నత స్థితికి ఎదగాలని సినీ హీరో ఆర్యన్ గౌరా (మై సాథియో ఫేమ్) అన్నారు. మండల పరిధి తోటపల్లి లో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో గురువారం ప్రముఖ సంఘ సేవకులు భోగిరెడ్డి. ప్రియాంక, డా. కాకరాల. నాగ బిందుశ్రీ (అమెరికా), సినీ హీరో ఆర్యన్ గౌరా అందచేసిన ఆర్థిక సహకారంతో,తెలంగాణ రాష్ట్రం, భద్రాచలం కు చెందిన కారం మానస, తీగల హారిక, వరంగల్ కు చెందిన కర్రి స్వాతి, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన వీర్ని దీప్తిశ్రీ లకు కృత్రిమ కాళ్ళను అందచేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడాతూ విద్యార్జనకు వైకల్యం ఏమాత్రం ఆటంకం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ఢిల్లీ కి చెందిన ప్రొఫెసర్ డా. పి. ఎల్.ఎన్. రాజు,వల్లూరి. రాజ్యలక్ష్మి, శ్రీమతి. అరవపల్లి. సుగుణ,గౌరాజ్యోతి కుమారి, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా కృత్రిమ అవయవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు మండల గౌడ, శెట్టిబలిజి, ఉప కులాల,సంఘం సాయం

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండల గౌడ శెట్టిబలిజి ఉప కులాల సంఘం తరఫున సేకరించిన 50 వేల రూపాయలు మండల బీసీ సంఘ అధ్యక్షుడు మిడత రామకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లంకా సత్యనారాయణ చేతుల మీదగా స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకి అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బొట్ల సాయి,మండల బీసీ నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి), జనసేన నాయకులు జుట్టుగ శ్రీను,మండల బీసీ సంఘం నాయకులు ఉన్నారు.

నిస్వార్థ ప్రజా సేవకురాలు తోట -ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం,మేజర్‌న్యూస్ : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టిడిపి రాష్ట్రపొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ పుట్టినరోజు పురస్కరించుకొని పలుసేవా కార్యక్రమాలు ఎన్డీఏ కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు.ముందుగాభీమవరంపట్టణంలోని బధిరల పాఠశాలలోని చెవిటి మూగ విద్యార్థిని విద్యార్థులకు పళ్ళు తినుబండారాలు దుప్పట్లు పంపిణీ చేసిన అనంతరం భీమవరం పాతబస్టాండ్ అన్నా క్యాంటీన్ వద్ద భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి జన్మదినోత్సవ కేక్ కటింగ్ చేసి పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా అంజి బాబు మాట్లాడుతూ ఉన్నత కుటుంబాన్ని నుంచి వచ్చిన తోట సీతారామలక్ష్మి కులమతాలకు అతీతంగా నీతి నిజాయితీలతో నిస్వార్థ ప్రజాసేవ పరురాలని సీతారామలక్ష్మి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ సీతారామలక్ష్మికీ అంది వచ్చిన అన్ని పదవులను సమర్థవంతంగా నిర్వహించి టిడిపి అగ్ర నాయకురాలిగా ఎదిగారని వారి జన్మదిన పురస్కరించుకొని బదిరల పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు, పళ్ళు తినుబండారాలు పంపిణీ చేసిన అనంతరం టిడిపి కృష్ణ బలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు ఘంటా త్రిమూర్తుల ఆధ్వర్యంలో పట్టణంలోని మూడు అన్నా క్యాంటీన్లలలో పేదలకు ఉచితంగా ఆహార పదార్థాలు అందించడం అభినందనీయమన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తోట సీతారామలక్ష్మి భీమవరం మున్సిపల్ చైర్ పర్సన్ గాను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలుగా రాజ్యసభ సభ్యురాలుగా నర్సాపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలుగా భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలుగా నీతి నిజాయితీలతో సమర్థవంతంగా పనిచేశారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జనసేన పట్టణ అధ్యక్షుడు జిల్లాకార్యదర్శి చనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ సీతారామలక్ష్మిఎన్డీఏకూటమి నాయకురాలుగా ఇటీవల జరిగిన ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి విశేషకృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు టిడిపి రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయణమ్మ వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృధ్విశంకర్ టిడిపి నాయకులు వీరవల్లి చంద్రశేఖర్ గనిరెడ్డి త్రినాథ్ మెంటే గోపి ఎద్దు యేసుపాదం మైలాబత్తుల ఐసాక్ బాబు పామర్తి వెంకటరామయ్య గంటా త్రిమూర్తులు కోళ్ల నాగబాబు మద్దుల రాము మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధ చెల్లబోయిన గోవింద్ నేదునూరి గంగాధర్ తిలక్ దొంగ వెంకటేశ్వరరావు అంగర వెంకటేశ్వరరావు కడలి వాసు చింత కనకయ్య వీరమల్లు వెంకటరమణ బొల్లా రాంబాబు పొట్రు రాంబాబు బొక్క శ్రీనివాస్ అనపర్తి కృష్ణప్రసాద్ తుమ్మిడి సుబ్బారావు వజ్జిపర్తి గురుమూర్తి మాచవరపు ప్రసాద్ కోరిపల్లి శ్రీనివాస్ చోడిశెట్టి నారాయణస్వామి ఎన్డీఏ కూటమి గ్రామ వార్డు అధ్యక్ష కార్యదర్శులు టిడిపి అనుబంధ అనుబంధ సంస్థల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తపేటలో ఘనంగా ఘననాథుని వేడుకలు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు స్థానిక కొత్తపేట గిలకల గేటు సెంటర్ నందు కూనిశెట్టి వారి వీధి కమిటీ సభ్యులు, నాగం శివ సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్య ంలో శ్రీ లక్ష్మీ గణపతి నవరా త్రుల మహోత్సవాలు ఏర్పాటు చేశారు.డివిజన్ పెద్దలు, పుర ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనేప థ్యంలో మండపానికి, బొజ్జగణ పయ్యకు వివిధ రకముల పుష్పాలతో,పండ్లు ,అరటి పిలకలు,మామిడి తోరణం కట్టి,స్వామి వారి జెండాలతో, విద్యుత్ దీపాలతో పరిసర ప్రాంతమంతా సుందరంగా అలంకరించారు. మండపాల ప్రాగణమంతా మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి నామస్మరణతో మారు మ్రోగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని,పిండి వంటలతో వండిన హారది, ఉండ్రాళ్లు,క్షీరన్నం, పులిహోర,చక్కరపొంగలి,పానకం,చలివిడి, వడ పప్పు, బూందిలడ్డు పదార్థాలతో, కొబ్బరికాయలు,అరటిపళ్ళు,పసుపు, కుంకుమలతో గణనాధునికి నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు.మండపానికి విచ్చేసిన భక్తుల వారి గోత్ర నామాలతో అష్టోత్తర శతనామ పూజలను అర్చకులు తేజ మారుతి నిర్వహించి, వినాయక వ్రత కథను భక్తులందరికీ వివరించారు. తదుపరి వ్రత కల్పంలోని అక్షింతలను, తీర్థ,ప్రసాదాలను భక్తులందరికీ వితరణ చేశారు.చిరంజీవి మన్నెం. జ్ఞానశ్రిత కూచిపూడి నాట్యంతో భక్తులను అలరించింది.చిరంజీవిని గొంతిన రామకృష్ణ పలువురు అభినందించారు.

సీతారాం ఏచూరి మృతికి
సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తీవ్ర సంతాపం

ఏలూరు, మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఈ సందర్భంగా ఆ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటన విడుదల చేస్తూ 1952 ఆగష్టు 12 సీతారాం ఏచూరి మద్రాసులో స్థిరపడిన తెలుగు కుటుంబంలో జన్మించారని, 1974లో ఎస్.ఎఫ్.ఐ. లో సభ్యుడిగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని తెలిపారు. 1985లో సిపిఎం కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పాలిట్ బ్యూరోలో చోటు దక్కిందన్నారు. 2005లో బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారని తెలిపారు. విశాఖపట్టణంలో జరిగిన సిపిఎం మహాసభల్లో పార్టీ 5వ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన గత కొన్ని రోజులుగా శ్వాసకోస అనారోగ్యంతో ఇబ్బందిపడుతూ అసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నారని, గురువారం మధ్యాహ్నం కన్నుమూశారని తెలిపారు. ఆయన మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని, ఆయన మృతికి సంతాపాన్ని తెలియచేస్తూ ఏచూరిని స్ఫర్తిగా తీసుకొని సిపిఎం నాయకులు, కార్యకర్తలు పార్టీలో పని చేయడమే ఆయనకు మనము ఇచ్చే నిజమైన నివాళులని రవి తెలిపారు. సంతాప సూచికంగా ఈ వార్త తెలిసిన వెంటనే పార్టీ జిల్లా కార్యాలయంపై ఉన్న జెండాను క్రిందకి దింపారు.

వరద నష్టం నమోదుకు ప్రత్యేక యాప్

పెదపాడు,మేజర్‌న్యూస్: వరద నష్టాలకు సంబంధించి సమాచారాన్ని రెండు రోజుల్లో పూర్తిచేయాలని ఏలూరు డివిజన్‌లోని తహశీల్దార్లను రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్ కె ఖాజావలి ఆదేశించారు. గురువారం పెదపాడు మండలం అప్పనవీడు సచివాలయంలో పంట నష్టాల వివరాల నమోదు ప్రక్రియను ఆర్డిఓ ఖాజావలి పరిశీలించారు.ఈ సందర్భంగా పంట నష్టం, పశు నష్టం, ఇళ్ల నష్టం, తదితర వాటిపై ఆరా తీశారు. వరదల వల్ల పంట నష్టాన్ని అంచనా వేయడానికి ప్రత్యేక యాప్ ను ప్రభుత్వం రూపొందించిందన్నారు. వరద మూలంగా జరిగిన నష్టాలు, వరద బాధిత ప్రజల డేటాకు సంబందించిన అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయబడ్డాయన్నారు.వీరి వెంట తహశీల్దారు డి.ప్రసాద్, తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు రూ.3లక్షల విరాళం అందించిన రామన్నగూడెం గ్రామస్తులు

అభినందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి, వలవల

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం గ్రామస్తులు సీఎం సహాయ నిధికి 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రామన్నగూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దిపాటి రవితేజ, జనసేన పార్టీ అధ్యక్షుడు బాకిన నాగరాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు కు 1,50,000 రూపాయలను, స్థానిక టిడిపి కార్యాలయంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) కు 1,50,000 రూపాయలను మొత్తం 3 లక్షల రూపాయల చెక్కులను గ్రామస్తులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్న గ్రామం నుండి 3 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన రామన్నగూడెం గ్రామస్తులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి ఇంచార్జ్ వలవల బాబ్జి అభినందించారు.

14న జాతీయ లోక్ అదాలత్

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమకుమార్

ఏలూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా 3వ జాతీయ లోక్ అధాలత్‌ను సెప్టెంబరు 14న నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లాకోర్టులో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 14న జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ జాతీయ లోక్ అధాలత్ నందు కేసులు పరిష్కరించడానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 4543 కేసులను రాజీయోగ్యమైనవిగా గుర్తించడమైనదని చెప్పారు.ఈ కేసుల పరిష్కార నిమిత్తం జిల్లావ్యాప్తంగా 33 లోక్ అధాలత్ బెంచిలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.దూర ప్రాంతాల్లో ఉండే రాజీచేసుకోదలచినవారు ఆన్ లైన్ ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.దీనికి సంబంధించిన ప్రతి కోర్టులలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.ముందస్తు మధ్యవర్తిత్వం ద్వారా 72 కేసులను రాజీ చేయడం జరిగిందని వెల్లడించారు.ఈజాతీయ లోక్ అధాలత్‌లో రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసలు, చిట్ ఫండ్, కుటుంబ వివాదాలు, టెలిఫోన్ మరియు బ్యాంకు కేసులను రాజీ చేసుకోవచ్చన్నారు. గత లోక్ అధాలత్ నందు 1538 పెండింగ్ కేసులను రాజీ చేయడం ద్వారా రాష్ట్రంలో జిల్లా 5వ స్థానంలో ఉందని ఈజాతీయ లోక్‌అధాలత్ నందు కూడా మరిన్ని కేసులు పరిష్కరించడానికి న్యాయవాదులు, కక్షిదారులు, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా తెలిపారు. సమావేశంలో పర్మినెంట్ లోక్ అధాలత్ చైర్ పర్సన్ ఎ.మేరీగ్రేస్ కుమారి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్, ఆంధ్రప్రదేశ్ బార్‌అసోషియేషన్ సభ్యులు బి.వి.కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోషియేషన్ అధ్యక్షులు కోనే సీతారామ్ ఉన్నారు.

సీతారాం ఏచూరి మృతితో అణగారిన వర్గాలకు ఎంతో నష్టం

ఏలూరు,మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం బాధాకరమని, అణ గారిన వర్గాలకు తీరని నష్టమని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.అనేక సందర్భాల్లో దళితుల గురించి, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా గురించి పార్లమెంట్‌లో కొట్లాడిన మహాయోధుడని సీతారామ్ మరణం దేశానికే ఎంతో నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకున్న మహానాయకులని,మంచి మేధావి, ఉద్యమకారుడని, ఆయన ఇక లేరనే వార్త చాలా బాధగా ఉందని పెరి కె వరప్రసాదరావు ఒక ప్రకటన తెలిపారు.

పశువుల రైతులకు ఉచితంగా మందులు పంపిణీ

కైకలూరు,మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నోరులేని మూగజీవాలు ఎలాంటి రోగాల బారిన పడకు ండా చూసుకోవలసిన బాధ్యత రైతులపై ఉందన్నారు. కైకలూరు మండలం స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్వగ్రామం అయిన వరాహపట్నం గ్రామంలో పశువుల రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కామినేని మాట్లాడుతూ భారీ వరదల వల్ల మూగజీవాలు గ్రామాల్లో కలుషితమైన నీరు ఆహారం తీసుకోవడం వల్ల రోగాల సమస్య తలెత్తకుండా ముందస్తు రైతాంగం ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార మాసోత్సవాలు

పెనుగొండ,మేజర్‌న్యూస్:పెనుగొండ ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రంలో ఆధ్వర్యంలో చెరుకువాడ పెనుగొండ 2సచివాలయం నందు పోషకాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలు మరియు గర్భిణీలు ఏవిధమైన ఆహారం తీసుకోవాలి అనే అంశంపై ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎమ్.విజయ కుమారి తెలిపారు. పాలు, గుడ్డు తప్పనిసరిగా తీసుకోవాలని, ఎముకలు దృఢంగా పటిష్టంగా పెరగడానికి అవసరమైన కాల్షియం వీటి ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ ,అంగన్వాడి స్కూల్ టీచర్లు ,కిషోర బాలికలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

13 నుండి భీమవరంలో చెవి, ముక్కు, గొంతు వైద్యుల రాష్ట్ర స్థాయి సమావేశాలు

భీమవరం,మేజర్‌న్యూస్ :ఈనెల 13, 14, 15 తేదీలలో భీమవరం రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో చెవి, ముక్కు, గొంతు వైద్యుల రాష్ట్ర స్థాయి వార్షిక సమావేశాలు జరుగనున్నాయి అని, ఈ సమావేశాలకు సుమారు 700 పైచిలుకు వైద్యులు హాజరుకాను న్నారని ఆ సంఘం అధ్యక్షుడు డా. నడింపల్లి శంకర్ కుమార్ వర్మ, కార్యదర్శి డా.బాపారావు గురువారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ముంబాయి, కోలకత్తా, జయపూర్ నగరాల వైద్య నిపుణులు 13వ తేదీ శుక్రవారం ఆధునిక శస్త్రచికిత్సా విధానాలు వివరిస్తారు. 14వ తేదీ శనివారం, 15వ తేదీ ఆదివారం చెన్నై, బెంగుళూరు, కోయంబత్తూరు, న్యూఢిల్లీ, ముంబాయి నుంచి ప్రముఖ వైద్యులు అనుభవాలను పంచుకోనున్నారు.ఈ సమావేశాల నిర్వహణకు రాష్ట్ర వైద్య సంఘం అధ్యక్షుడు డా.నడింపల్లి శంకర్ కుమార్ వర్మ, కార్యదర్శి డా.బాపారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గొట్టుముక్కల బాలకృష్ణంరాజు,కోశాధికారి డా.ఎమ్.రామకృష్ణ, ఇతర వైద్యులు పర్యవేక్షణ చేయనున్నారు.

శునకం ప్రాణాలు కాపాడిన ఎస్వికెపి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

4 గంటలు శ్రమించిన వాలంటీర్లు అభినందించిన ప్రిన్సిపాల్, సిబ్బంది

పెనుగొండ,మేజర్‌న్యూస్: మనుషులమైన మనం! ఏబాధ కలిగి ,అబాధను నోరు తెరిచి నాకు ఆకలవుతోంది.నాకు జ్వరమొచ్చింది,నాకు దాహమవుతోంది నీళ్ళివ్వండి,ఎండ ఎక్కువగా ఉంది గొడుగివ్వండని మన నాన్నకో,అమ్మకో, అన్నకో, అక్కకో చెప్పుకుంటాం. వారు మనకున్న బాధకు తగు పరిష్కారం చూపుతూ,సాయం అందిస్తుంటారనేది మనందరికి తెలిసిందే మరి నోరు లేని మూగ జీవులు వాటి బాధను ఎలా చెప్పుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ఒకవేళ చెప్పినా వాటి భాష,భావం ఎవరికి అర్థమౌతుంది.ఇలాంటి పరిస్థితే ఒక శునకానికి ఎదురైంది....కానీ ఆ శునకం యొక్క బాధను ఎస్వికెపి కాలేజి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అర్థం చేసుకుని దాని ప్రాణాన్ని కాపాడారు.చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే మూగ జీవుల్ని చూసినవారిలో కొందరు వాటికి సహాయం చేస్తుంటారు. వాటికి తమ వంతుగా ఎంతో కొంత సహాయపడి వాటి ప్రాణాలను రక్షిస్తుంటారు.ఎస్వికెపి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో రోడ్డుకి లోపల నుంచి ఉన్న ఒక డ్రైనేజీలో గర్భవతిగా ఉన్న ఒక కుక్క ఇరుక్కుపోగా దానిని ప్రాణాలకు తెగించి పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ ప్రశాంత్,ఎం. హమిత్ అజయ్, కె.విశ్వ,బాబి,లక్ష్మణరావు,సాయిశ్రీరామ్,సాయి,ఎం.ఉమా మార్కండేయులు, సత్య ప్రకాష్, జె.ప్రతీక్ లు కలిసి నాలుగు గంటలు శ్రమించి ఆ శునకాన్ని ప్రాణాపాయం నుంచి కాపాడారు. వాలంటీర్స్ ని ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు ప్రోత్సహించగా వాలంటీర్స్ సమర్థవంతంగా కుక్క ప్రాణాలను కాపాడారు.ఈ కుక్క కళాశాలలో మూడు సంవత్సరాలుగా ఉంటూ వందేమాతరం ,జనగణమన వచ్చినప్పుడు స్పందిస్తూ విద్యార్థులను, అధ్యాపకులను ఆశ్చర్యానికి గురి చేస్తూ ఉంటుంది. అలాంటి కుక్క డ్రైనేజీ మధ్యలో ఇరుక్కుపోయి కేకలు పెడుతూ ఉంటే ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు స్పందించి గునపాలు, స్లాబ్ కట్టర్స్ సాయంతో డ్రైనేజీని తవ్వి జాగ్రత్తగా ఆ గర్భవతిగా ఉన్న కుక్కను బయటకు తీసి ప్రాణాలు రక్షించారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ను ప్రిన్సిపాల్ అప్పారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తానేటి దివాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేశ్వరరావు, సి.హెచ్.శ్రీనివాస్,వి.సతీష్ కుమార్, టి. రమేష్, కె.వి సత్యనారాయణ, డాక్టర్ బి బాపి రెడ్డి, జి. శ్రీధర్, మహేష్, సూరిబాబు, రామారావు, తదితరులు వాలంటీర్లకు సహకరించారు.మూగజీవి పట్ల వాలంటీర్లకు ఉన్న ప్రేమను చూసి జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ప్రశంసించాయి.

నిబద్ధత కలిగిన మహానేత, మేధావి సీతారాం ఏచూరి

ఏలూరు,మేజర్ న్యూస్: సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సిపిఎం కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి కిషోర్ అధ్యక్షతన ఈ సభ జరిగింది. సభలో ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపర్డెంట్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు నాయకులు ఏచూరి చిత్రపటానికి పూలను చెల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలోపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్విడి ప్రసాద్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ వాసి అని అన్నారు. విద్యార్థి దశ నుండి వామపక్ష రాజకీయాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాల నుండి పనిచేస్తున్నారని తెలిపారు. సీతారాం ఏచూరి ధనిక కుటుంబంలో జన్మించారని అన్నారు. ఢిల్లీ జేఎన్ యు యూనివర్సిటీలో మెరిట్ స్టూడెంట్స్ అని అన్నారు. ఆయన ఐఏఎస్ కు వెళ్లవలసిన వ్యక్తి అని కానీ ఈ సమాజంలో పేదరికం నిర్మూలించి సమ సమాజాన్ని స్థాపించాలని, ఎర్రజెండా లక్ష్యం వైపు అడుగులు వేశారని కొనియాడారు. రెండు పర్యాయాలు రాజ్యసభ ఎంపీగా ఏచూరి పనిచేశారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. ఎమర్జెన్సీ సమయంలో ఢిల్లీ జేఎన్యు యూనివర్సిటీలో విద్యార్థుల ఉద్యమానికి నాయకత్వం వహించారని అప్పటి ప్రధాని ఇందిరా గాంధీని సైతం నిలదీశారని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ లింగరాజు ఎం నాగమణి జిల్లా కమిటీ సభ్యులు కే శ్రీనివాస్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లాల్ బహుదూర్ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కంటి పరీక్షలు

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల యందు డాక్టర్ అగ్రవాల్ కంటి వైద్యశాల సిబ్బంది నేతృత్వంలో సుమారు 150 మంది విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించారు. లాల్ బహుదూర్ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాబోలు వెంకటేశ్వర్లు, బచ్చు విశ్వనాథం ల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది పృధ్విన్, దొరబాబు, కుసుమకుమారిలు పరీక్షలు నిర్వహించారు. చిన్నపాటి దృష్టిలోపం ఉన్నవారికి తగు సూచనలు మందులు ఉచితంగా అందించారు. కళ్ళజోడు ఆవశ్యకత ఉన్నవారికి తగు సూచనలు ఆహారపు నియమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మరియు వారి సిబ్బంది, కమిటీ సభ్యులు అప్పారావు, జనార్ధన్, హనుమంతరావు పలువురు పాల్గొన్నారు.